# నది పుట్టిన గొంతుక



బొజ్జా తారకం

# నది పుట్టిన గొంతుక

( జైలు కవితలు )

బొజ్జా తారకం

జనపద ప్రచురణలు

| | | |
|---|---|---|
| ధర | : | రూ. 60/– |
| మొదటి ముద్రణ | : | మార్చి 1983, జనపద ప్రచురణలు – 2 |
| పునర్ముద్రణ | : | 2015 |
| ప్రతులకు, వివరాలకు | : | హైదరాబాద్ బుక్ ట్రస్ట్,<br>ప్లాట్ నెం. 85, బాలాజీ నగర్,<br>గుడిమల్కాపూర్, హైదరాబాద్ – 500 006.<br>ఫోన్ : 23521849<br>www.hyderabadbooktrust.blogspot.com |

| | | |
|---|---|---|
| ముద్రణ | : | అనుపమ ప్రింటర్స్, గ్రీన్ వ్యూ, 126 శాంతినగర్,<br>హైదరాబాద్ – 28 ఫోన్ : 23391364, 23304194<br>Email: anupamaprinters@yahoo.co.in |

# నది గురించి...

1975 జూన్ ఇరవై ఆరో తారీఖున అత్యవసర పరిస్థితి ప్రకటించారు. కొన్ని వేల మందిని జైళ్ళలో నింపారు. దేశం అంతా భయం ఆవరించింది. నాకు తెలిసిన వాళ్ళు చాల మంది అరెస్టయ్యారు. 'ఇందిరాగాంధీ విధానాలు వ్యతిరేకిస్తున్నారు' అనుకున్న వాళ్ళను అరెస్టు చేశారు. రాజకీయ కార్యకర్తలకు ఎలానూ తప్పదు; రచయితలను కూడా అరెస్ట్ చేశారు. "ప్రజలతో ఇప్పటికే చాల సంబంధాలు పెంచుకున్నాడు, అంతేకాదు ఇతను రచయిత కూడా" అని పోలీసులు నా గురించి రిపోర్టులు పంపిస్తున్నారు ఎప్పటి నుంచో.

జూలై నాలుగో తారీఖు... సాయంత్రం కొంచెం ఆలస్యంగా వచ్చాను కోర్టు నుంచి. చీకటి పడింది. కొద్దిగా చినుకులు పడుతున్నాయి. పోలీసు ఇన్‌స్పెక్టర్ వచ్చాడు. 'మిమ్మల్ని ఎస్.పి. గారు రమ్మంటున్నారు' అన్నాడు. నాకు అర్థమయింది. భారతితో చెప్పాను 'అరెస్టు చేస్తారు' అని. పోలీస్ జీప్‌లో వెళ్ళాను. ఎస్.పి. గారింటివద్ద పోలీసు వ్యాన్‌లు...జీప్‌లు... హడావుడిగా ఉంది. ఆయన చెప్పారు "మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం" అని. 'మరి ఇంట్లో చెప్పి వస్తాను' అన్నాను. అదే జీప్‌లో పంపించారు. అప్పటికే జీప్ నిండా తుపాకీ పట్టుకున్న పోలీసులు. ఇంటికి వెళ్ళేసరికి చుట్టూ పోలీసు కాపలా. లోపలికి వెళ్తుంటే నా కూడా తుపాకీతో పోలీసు...

నిజామాబాద్‌లో మొదటి అరెస్ట్...

పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్ళారు. ఆ తర్వాత ఒకర్నీ ఒకర్నీ పట్టుకొచ్చారు. దాదాపు పదిహేను మంది. ఆ రాత్రంతా మెలకువతోనే ఉన్నాను. చూడడానికి వచ్చిన జనాన్ని చెదర గొట్టేశారు. పోలీసు స్టేషన్‌లో రెండు రోజులుంచారు. ఆ తర్వాత కోర్టులో హాజరు పరిచి జైలుకు తీసుకువెళ్ళారు.

నిజామాబాద్ జైలు చాలా ఎత్తైన కొండమీద ఉంది. పెద్ద పెద్ద మెట్లు ఎక్కి వెళ్ళాలి. దేవాలయాన్ని నిజాం ప్రభుత్వం జైలుగా మార్చిందంటారు. ఎవర్నో ఒకర్ని బంధించడానికే రెండూను. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కవిత్వం వ్రాసినందుకు దాశరథిని ఇదే జైల్లో ఉంచారు. రచయితగా నేను రెండోవాడిని.

జైల్లో ఒక రాత్రి బాగా జ్వరం వచ్చింది. హాస్పిటల్‌కి తీసుకు వెళ్తామన్నారు. బేడీలు వేస్తామన్నారు. నేను రానన్నాను. తప్పదన్నారు. జ్వరం తీవ్రంగా ఉంది. హాస్పిటలుకు వెళ్ళక తప్పలేదు. నాకు బేడీలు వేసినందుకు డిటెన్యూలంతా బాధపడ్డారు.

భారత రక్షణ చట్టం క్రింద మమ్మల్ని అరెస్టు చేశారు; కాబట్టి బెయిలు కోసం దరఖాస్తు పెట్టాము. కోర్టు బెయిలు ఇచ్చింది. బెయిలు ఆర్డరు కంటే ముందుగానే పోలీసు వ్యాన్‌లు వచ్చాయి జైలుకు. జైలంతా తెలిసిపోయింది మళ్ళీ అరెస్టు చేస్తారని. నాతో మరో ఇద్దర్ని విడుదల చేయమని కోర్టు ఆర్డర్. ముగ్గురమూ కిందికి దిగి వచ్చాం. పోలీసు ఇన్‌స్పెక్టర్ సరిగ్గా మెట్ల దగ్గర ఉన్నాడు...చుట్టూ సాయుధులైన పోలీసులు...వాళ్ళిద్దర్నీ ఏమీ అనలేదు. నన్నొక్కణ్ణే అరెస్టు చేశారు... ఈసారి ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద. పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్ళారు...కందికుప్ప నుంచి నాన్న వచ్చారు.

ఆ రాత్రే తీసుకువచ్చారు చెంచల్‌గూడా సెంట్రల్ జైలుకు. జ్వరంలోనే తీసుకు వచ్చారు. రాత్రి ఒంటిగంటకు బస్‌లో ప్రయాణం. నాకు రెండు వైపులా తుపాకీలతో పోలీసులు. అరెస్టు అయిన వ్యక్తి కంటే చూసేవాళ్ళు హడలిపోవాలి...

అక్కడ దాదాపు సంవత్సరం ఉన్నాను. డిటెన్యూలు రెండు వందల మందిపైగా. వారందరితో జైలు జీవితం చాల గొప్ప అనుభవం. జైలులో డైరీ వ్రాస్తూ ఉండేవాడిని. దాన్ని కూడా ప్రచురించాలని ఉంది.

మొదటి మూడు నెలలు ఎవర్నీ కలవనివ్వలేదు. ఎవర్నీ చూడడానికి రానివ్వలేదు. ఉత్తరాలు కూడా లేవు. మేమంతా హైకోర్టుకు వెళ్తే 'నెలకొక వ్యక్తి చూడొచ్చు' అన్నారు. అదయినా చాలా దగ్గర బంధువు. దానిని కొన్నాళ్ళకు పదిహేను రోజుల కొకసారి చేశారు. ఆ నిర్బంధ వాతావరణంలో వ్యక్తుల మనస్తత్వాలు చాలా చిత్రంగా ఉండేవి. నిర్బంధం, ఒత్తిడి మనస్సుపై ఎంత ప్రభావం చూపుతాయో జైల్లో ప్రత్యక్షంగా చూశాను.

ఇద్దరు డిటెన్యూలు చాలా గొప్ప విషయాలు చెప్పారు నాకు. వారి దగ్గర రోజూ కొంతసేపు కూర్చుని నోట్స్ వ్రాసుకున్నాను. ఇంతవరకూ తెలుగు సాహిత్యంలోకి రాని విషయాలు సేకరించాను. గత ఏభై ఏళ్ళ చరిత్ర అది. రెండు ప్రాంతాల గాథలవి. రెండు పోరాటాల కథలు...చాలా గొప్ప కథలు...ఇద్దరివీ గొప్ప అనుభవాలే...రెండు నవలలుగా వ్రాయాలనుకున్నాను. ఆ నోట్స్ జైల్లో ఉండే స్పెషల్ బ్రాంచ్ పోలీస్ అధికారి కంటబడింది. తీసుకున్నాడు. నా ఎదుటనే కాల్చివేశాడు. ఎంత బాధపడ్డానో చెప్పలేను.

మూడు నెలలయిన తర్వాత కొందరం హైకోర్టులో రిట్ వేశాం. కోర్టుకు మమ్మల్ని తీసుకు వెళ్ళేవారు...బయట ప్రపంచాన్ని చూడటం అదే...చాల రోజులు విచారణచేసి విడిచిపెట్టేశారు...కోర్టు బయటకు వస్తుంటేనే పోలీసులు అంటున్నారు...'మళ్ళీ అరెస్ట్ చేస్తామ'ని. కొందరు కోర్టు నుంచే సరాసరి వెళ్ళిపోయారు. మేం జైలుకు వచ్చాం. గబగబ సర్దుకొని బయటపడ్డాం. ఆ రాత్రి హైద్రాబాద్‌లోనే ఉన్నాను. ఉదయం పోలీసులు వచ్చారు. మళ్ళీ అరెస్ట్ చేశారు...

జైలుకు వెళ్ళేసరికి చాలా మందిని అప్పటికే తీసుకొచ్చేశారు. మళ్ళీ మామూలు కథే...

అలా ఆరు నెలలు గడచిపోయాయి...

ఒకరోజు ఎందుకో హఠాత్తుగా 'నీతో చెప్పనే లేదు' అన్న వాక్యాలు వచ్చాయి... వ్రాశాను...ఆ తర్వాత...ఏదో ఆలోచన ఉబికి వచ్చేది...వాక్యాలు తొణికి వచ్చేవి... వ్రాసుకుంటూ వెళ్ళిపోయాను. మిత్రులకు చదివి వినిపిస్తుండే వాడిని. మెచ్చుకొనేవారు. శివుని త్రిశూలంలా ఉండేవి పువ్వులు ఒక చెట్టుకి...ఆ చెట్టు కింద కూర్చుని చదువుకొనేవాణ్ణి. అక్కడే కూర్చుని వ్రాసుకుంటూ ఉండేవాడిని.

ఆ నిర్బంధంలో పుట్టుకొచ్చిన కవితలను ప్రత్యేకంగా ప్రచురించాలని అనుకున్నాను.

ఎన్నో ఏళ్ళయింది ఇవి వ్రాసి. ప్రచురించమని మిత్రులు అంటూనే ఉన్నారు. ఏమిటో బద్ధకించాను. మిత్రుడు గనుమల జ్ఞానేశ్వర్ 'ప్రెస్ పనంతా నేను చూస్తా'నని చెప్పి తీసుకువెళ్ళి చాలా పట్టుదలగా ఈ పని పూర్తి చేశాడు. అతనికి నా ధన్యవాదాలు. ఈ కవితలు ఒకసారి మిత్రుడు శ్రీ కె. శివారెడ్డికి వినిపిస్తున్నాను. 'నది పుట్టిన గొంతుక నదిమి పట్టారు' అన్న వాక్యాలు చదువుతుంటే పుస్తకానికి ఆ పేరు పెట్టండి అన్నాడు. ఆయనకు ధన్యవాదాలు.

ముఖ చిత్రం వేసిన మిత్రుడు శ్రీ చంద్రకు ధన్యవాదాలు. చక్కగా ముద్రించిన శ్రీ పి. శ్రీనివాస్‌కు ధన్యవాదాలు.

జైలుకి వెళ్ళి భారతికి ఎంతో బాధ కలిగించాను. అందుకు గుర్తుగా ఈ కవిత ఆమెకు ఇస్తున్నాను.

గంగ హిమాలయాల్లో పుట్టింది
గోదావరి త్రైంబకంలో పుట్టింది
ఈ కవిత జైల్లో పుట్టింది
గంగ, గోదావరి ప్రవహించి, ప్రవహించి సముద్రంలో కలిశాయి
గోదావరి సముద్రంలో కలిసిన చోట పుట్టాను నేను
ఈ కవిత జనసంద్రంలో కలుస్తుందని ఆశిస్తున్నాను...

హైదరాబాద్
మార్చి 10, 1983

**బొజ్జా తారకం**

# అలలుగా...

| | | |
|---|---|---|
| 1. | నీతో చెప్పనే లేదు... | 1 |
| 2. | పేరుతో పనిలేదు... | 4 |
| 3. | చీకటి కావాలి నాకు | 7 |
| 4. | కొత్తదారి | 10 |
| 5. | బందెల దొడ్డి | 12 |
| 6. | 'భూ' కి | 15 |
| 7. | జైల్లో చందమామ | 18 |
| 8. | వాళ్ళేదో చెబుతున్నారు | 20 |
| 9. | రేపటి కోసం | 24 |
| 10. | నది పుట్టిన గొంతుక | 27 |
| 11. | జైలు శవాలు | 30 |
| 12. | ఓ నా దేశ ప్రజలారా ! | 34 |
| 13. | ఆఫ్రికా | 41 |
| 14. | అర్ధనారీశ్వరుడు | 46 |
| 15. | నా మాటగా... | 50 |
| 16. | నేను మరణించినా... | 52 |
| 17. | నీగ్రో అన్నయ్యా ! | 55 |
| 18. | సూర్యుడివిరా నువ్వు | 60 |
| 19. | గాంధీ మహాత్మా ! | 64 |
| 20. | వాళ్ళు నలుగురూ... | 70 |
| 21. | జైల్లో మే డే | 74 |
| 22. | నేను అస్పృశ్యుణ్ణి | 77 |

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nadi+Puttina+Gontuka**

* * *